నీళ్ళకు పోయిన ఎలక



నీళ్లకు పోయిన మొలక

లిథువేనియన్ జానపద పాటలు

చిత్రాలు: టి. బెల్యూచానెనె

అనువాదం: రాచమల్లు రామచంద్రారెడ్డి

"రాదుగ" ప్రచురణాలయం • మాస్కో



నీళ్లకు పోయిన యెలక

బియ్యం కడిగీ దంచుము బాగా,
బావికి నీళ్లకు పోయెను యెలకా.
వంతెన దాటీ పోయెను యెలకా,
యిసుక దిబ్బలూ దాటెను యెలకా,
వెనక్కి ముందుకు అటు యిటు తిరిగెను,
యెలకకు యెంతో కలవరమాయెను,
"అయ్యో అయ్యో! యేదీ బావీ?
యెటు పోయినదది?"
గోడపక్కనే బావి వుండినది.

చెవులపిల్లి

చెవుల పిల్లిగాడా, వెళ్లిపో — లేకుంటె!
రోజంత నావెంట పడబోకు — లేకుంటె!
కంచె దూరి తోటలోకి రాబోకు — లేకుంటె!
కాబేజి గడ్డ లన్ని తినబోకు — లేకుంటె!
మళ్లీ నాకంట నీవు పడబోకు — లేకుంటె!
ఊఁ, ఊఁ, త్వరత్వరగ వెళ్లిపో — లేకుంటె!

నా కొమ్ములు చూడు

హేహే, నా కొమ్ములు చూడూ,
హేహే, నా వాలం చూడూ,
హేహే, నా శక్తి తెలుసునా,
హేహే, మరి పదండి వేగం,
హేహే, నా దొడ్లోనుండీ,
హేహే, మిము తోసేస్తానూ!





పాలపిట్ట

తళతళ లాడే పచ్చని బయలున
తకధిణ తకధిణ పాలపిట్టా!
గొడ్డలి వేయుము త్వరత్వరగా,
టకటక టకటక టకటక అంటూ.

పాలపిట్ట గుడిసే కట్టిందీ
కొండమీదా, ఒక కొండమీదా
అచటకి తెచ్చెను తన ప్రియురాలిని
పూవులతో ముస్తాబు చేసుకొని.